కాలనీలో సమస్యలు తీర్చాలని నిరాహారదీక్షలు

కాలనీలో సమస్యలను పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేస్తున్న ప్రజలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 10 : జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో పలు రకాల సమస్యలు తిష్ట వేయని సంబంధిత అధికారులకు అనేకసార్లు మొర పెట్టుకున్న స్పందించక పోవడంతో కాలనీవాసులు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. కాలనీలో సీసీ రోడ్లు, కరెంటు సౌకర్యం, ఇండ్లకునెంబర్లు, మిషన్ భగీరథ నీటి సౌకర్యం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలని కాలనీకి అడ్డుగా ఉన్న గోడను తొలగించాలని బీసీ కాలనీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్ సెంటరు ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీక్షలకు బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షుడు కల్యాణ్, తిమ్మాజిపేట మండల అధ్యక్షులు రాజు సంఘీభావం ప్రకటించారు. బీసీకాలనీలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఎస్పీ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, బీఎస్పీ అసెంబ్లీ నాయకులు హర్షముదిరాజ్, శ్రీకాంత్, ఏడుకొండలు, అంజి ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుచేయాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

- **ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి**

బిజినేపల్లి, మార్చి 10 : అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలెం గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో అధిక సాంద్రత పత్తి సాగు, యాసంగిలో పంటల యాజమాన్యంపై కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో ప్రదర్శిస్తున్న అధికసాంద్రత పత్తిసాగును రైతులు పాటించి శాస్త్రవేత్తల సూచనలు, సలహాలకనుగుణంగా సాగు చేయాలన్నారు. యాసంగిలో కూడా నూనె గింజల పంటలను సాగు చేసుకోవాలన్నారు. అనంతరం పంటల కరదీపిక విడుదల చేశారు. కార్యక్రమంలో ఏడీఆర్ సుధాకర్, కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, జగన్, వాసు, చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

జాగృతి జిల్లా నాయకురాలు పావని కన్నుమూత

కల్వకుర్తి, మార్చి 10 : నాగర్‌కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు మిర్యాలపావని సోమవారం సాయంత్రం కన్నుమూశారు. కల్వకుర్తికి చెందిన పావని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో చికిత్సపొందుతూ చనిపోయినట్లు జాగృతి నాయకులు తెలిపారు. పావనికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

48గంటల ధర్నాను జయప్రదం చేయండి

కొల్లాపూర్, మార్చి 10: ఈ నెల 17, 18తేదీల్లో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టే 48 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పట్టణ కేంద్రంలో డిమాండ్లతో కూడిన వినతిని అంగన్‌వాడీలతో కలిసి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వెంకటరమణకు అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సేవలను పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉసే నమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించాలి

ఉప్పునుంతల, మార్చి 10 : అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని తాడూర్ గ్రామంలో దళితుల సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై మార్గదర్శకాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పవన్, వెంకటేశ్, రాజు, కృష్ణయ్య పాల్గొన్నారు.

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS31T-3526	AL DOST PLUS	2018

పై వాహనం తేది : 11-03-2025 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mangi Sujatha W/o Vijay, aged 48 years, Occ: House hold, R/o H.No.6-109, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist,. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.9-140, along with Open Place, total extent 2915 Sq.yards, RCC roof plinth area 3116 Sq.fts., situated within the limits of Bijinepally Village, and Mandal, Nargarkurnool Dist. **bounded by: East:** House of Mangi Shanthaiah, **West:** Road, **North:**30 ft Road, **South:** House of Mangi Jayakar.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mangi Yelisha W/o Jayakar, aged 38 years, Occ: House hold, R/o H.No.6-84, Bijinepally Village and Mandal, Nagarkurnool Dist,. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.9-141/B Part,extent 370 Sq. yards RCC roof plinth area 1236 Sq.fts., situated within the limits of Bijinepally Village, and Mandal, Nargarkurnool Dist. **bounded by: East:** 20 ft Road, **West:** Open place of Mangi Krupaiah, **North:** Mangi Vijay School Building, **South:** Open Place of Mangi Jayakar.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

అవకతవలకు చోటివ్వద్దు

వంగూరు, మార్చి 10 : ఇందిరమ్మ ఇండ్ల రీసర్వేలో ఎలాంటి అవకతవకలకు చోటివ్వద్దని ఎంపీడీవో బ్రహ్మాచారి పంచాయితీ కార్యదర్శులను సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతిగ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల రీసర్వే ద్వారా కొంతమంది అర్హులైన వారిని గుర్తించామని అటువంటి పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీవో వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి

- **అదనపు కలెక్టర్ అమరేందర్**

నాగర్‌కర్నూల్, మార్చి 10 : కలెక్టరేట్‌కు ప్రజావాణి ద్వారా వస్తున్న ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్ అమరేందర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 30 దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ.. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ అమరేందర్

ఎస్పీ కార్యాలయానికి ఆరు ఫిర్యాదులు

జిల్లాలోని పలుప్రాంతాల నుంచి జిల్లాపోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులను అదనపు ఎస్పీ రామేశ్వర్ స్వీకరించారు. వివిధ సమస్యలపై ఆరు ఫిర్యాదులు అందడంతో బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. న్యాయం కోసం 3, భూమి పంచాయతీకి సంబంధించి 2, భార్యభర్తల గొడవలకు సంబంధించి 1 ఫిర్యాదు అందాయి. సంబంధిత ఫిర్యాదులను పరిష్కారానికి ఆయా ప్రాంతాల పోలీస్ అధికారులకు సూచించారు.

పెంట్లవెల్లిలో ప్రజావాణికి అధికారుల డుమ్మా..

పెంట్లవెల్లి, మార్చి10 : ప్రజా సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించాలన్న సద్దుదేశంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజావాణిని చేపట్టింది. ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికి అధికారుల డుమ్మాతో పరిహాసంగా మారింది. ఇదేవిధంగా గత ఆరు మాసాలుగా ప్రజావాణికి అధికారులు గైర్హాజర వుతున్న జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పలు సమస్యల పరిష్కారం కోసం గతంలో ఇచ్చిన దరఖాస్తులను అధికారులు పరిష్కరించకపోవడంతో ప్రజావాణి పట్ల ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయి, ప్రతి వారం జరిగే ప్రజావాణికి దరఖాస్తులు చేసుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదన్న అపవాద లేక పోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకొని ప్రజావాణిని విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తాసీల్దార్ జయసింహాను వివరణ కోరగా గైర్హాజరవుతున్న వివిధ శాఖల అధికారుల పేర్లను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.

పెంట్లవెల్లి ఇద్దరే అధికారులు హాజరైన దృశ్యం

జిల్లా కేంద్రానికి 'పది' పరీక్ష పేపర్లు

పది పత్రాలను పోలీస్‌స్టేషన్లకు తరలిస్తున్న డీఈవో

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 10 : మార్చి 21 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్‌రూమ్ నుంచి పోలీస్ బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో ఆయా పరీక్ష కేంద్రాల పరిధిలోని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సోమవారం ఉదయం సెట్-2 పదోతరగతి ప్రశ్నా పత్రాల బండిళ్లను డీఈవో రమేశ్‌కుమార్ పర్యవేక్షణలో విద్యాశాఖ అధికారులు కలెక్టరేట్ కార్యాలయంలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపర్చిన పదోతరగతి ప్రశ్నా పత్రాల బండిళ్లను పోలీస్ బందోబస్తు నడుమ తీసుకెళ్లారు. ప్రశ్నాపత్రాలను ఆరు రూట్లల్లో జిల్లాలోని 59 పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న 18పోలీస్ స్టేషన్లకు తరలించి భద్రపరిచారు. డీఈవో రమేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈనెల 12వ తేదీన సెట్-1 ప్రశ్నా పత్రాలు జిల్లా కేంద్రానికి రానున్నట్లు తెలిపారు. జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు ప్రశ్నాపత్రాల తరలింపును పర్యవేక్షించారు. ఎంఈవోలు శంకర్‌నాయక్, బాలకిషన్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘునందన్‌శర్మ, క్లర్క్ సాయిచరణ్, పవన్, శ్రీకాంత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

- **అదనపు కలెక్టర్ అమరేందర్**

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 10 : జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎండవలన కలిగే అనారోగ్యాలకు ముందస్తు జాగ్రత్తలు పాటించడం వలన నివారించవచ్చునని జిల్లా టాస్క్‌ఫోర్సు సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్ తెలిపారు. ఎండతో కలిగే అనారోగ్యాల నివారణ చర్యలను ప్రజలకు అవగాహన కలిగించాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఎండవలన శిశువులు, చిన్న పిల్లలు, గర్భిణులు, వయోవృద్ధులు అనారోగ్యానికి గురవుతారు. కావున వీరిపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఎండాకాలంలో దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరుతాగండి దాహం డీహైడ్రేషన్‌కు మంచి సూచికకాదు. బయటకు వెళ్లేటప్పుడు తమవెంట తప్పకుండా తాగునీరు తీసుకెళ్లాలి. ఇంట్లోఉండే మజ్జిగ, నిమ్మరసం, అంబలి ఇలాంటి పానీయాలు తీసుకోవాలి. వీలైతే సీజనల్ ఫ్రూట్స్‌అయినా పుచ్చకాయ, కర్బూజ, ఆరెంజ్, దోసకాయ లాంటి పండ్లు, కాయగూరలను తీసుకోవాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు తలపై టోపీ గాని తెల్లని వస్త్రంగాని కప్పుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటలవరకు ఎండలో బయటకు వెళ్లకూడదని ముఖ్యంగా ఉపాధి హామీ పనికి వెళ్లే వారు ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించాలన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖఅధికారి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలల్లో వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ఆల్కహాల్ టీ, కాఫీ, కార్బోనైటేడ్ శీతలపానీయాలు లేదా పెద్దమొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలు నివారించాలన్నారు. చెప్పులు లేకుండా బయటకు వెళ్లవొద్దన్నారు. ఎవరికైనా ఎండ వలన తీవ్ర వైద్య తలనొప్పి, జ్వరం, వికారం లేదా వాంతులు తదితర లక్షణాలు కన్పిస్తే వెంట దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి లేదా వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ, విద్యుత్, విద్యాశాఖ, జిల్లా పంచాయతీ కార్యాలయ అధిపతులు, ప్రోగ్రాం అధికారి కృష్ణమోహన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ శివ, డీపీవో రేణయ్య, ఎపిడమాలజిస్టు శ్రీనివాసులు, విజయ్‌కుమార్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణ జాగ్రత్తలపై చర్చిస్తున్న అదనపు కలెక్టర్

సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి

కల్వకుర్తిలో సావిత్రీబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీసబ్ ప్లాన్ నాయకులు

బిజినేపల్లిలో సావిత్రీబాయి నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేటలో ఏఐఎస్ఎఫ్ సభ్యుల ఆధ్వర్యంలో..

కొల్లాపూర్ పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కల్వకుర్తి/కల్వకుర్తి రూరల్, మార్చి 10 : బీసీ సబ్‌ప్లాన్ ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాలికా విద్య కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, గంగాధర్, జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్, రాంభూపాల్‌రెడ్డి, పర్వతాలు, సాయిలు, కృష్ణగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, మార్చి 10 : బిజినేపల్లితోపాటు మండలంలోని మంగనూరు తదితర గ్రామాల్లో సావిత్రీబాయి పూలే వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ కుర్మయ్య ఉన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట టౌన్, మార్చి 10 : అచ్చంపేట పట్టణంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు సాయికుమార్, వేదవ్యాస్ వెంకటేశ్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో...

కొల్లాపూర్, మార్చి 10: సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయుడు అన్నారు. సావిత్రిబాయి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకుడు తుమ్మల శివుడు, కురుమయ్య, ప్రకాశ్, అంజి, లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, నాగయ్య, బాలస్వామి, కృష్ణయ్య, దేవేంద్రం పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ధర్నా

పెంట్లవెల్లిలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు

పెంట్లవెల్లి, మార్చి10: పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి ప్రతాన్ని తాసీల్దార్ జయసింహకు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ.. 20 ఏళ్లకిందట ఇళ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మండలంలోని సర్వే నెంబర్ 22, 27లో 14 ఎకరాల 39 గంటల భూమిని కొనుగోలు చేసిందన్నారు. నేటివరకు ఆ భూమిని ఇళ్లు లేని పేదలకు పంచి పెట్టలేదని ఆయన విమర్శించారు. అలాగే జటప్రోల్‌లోని సర్వే నెంబర్ 177లో ఉన్న ప్రభుత్వ భూమి సైతం ఆ గ్రామంలోని పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు హన్మంతు, శ్రీనివాసులు, కురుమయ్య ఉన్నారు.

అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలి

కొల్లాపూర్ రూరల్, మార్చి 10: పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్సు డిపో సమీపంలోని గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బి.శివవర్మ మాట్లాడుతూ.. మండలంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎండీ సలీం నాయకులు వెంకటస్వామి, నర్సింహ, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వినతిప్రతం ఇస్తున్న దృశ్యం

సజావుగా ఇంటర్ పరీక్షలు

అచ్చంపేట టౌన్, మార్చి 10 : పట్టణంలో నిర్వహిస్తున్న ఇంటర్‌మొదటి సంవత్సర పరీక్షలు సజావుగా కొనసాగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100 మంది విద్యార్థులకు 9మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 100మంది విద్యార్థులకు గాను 11మంది గైర్హాజర యారు. ప్రగతి జూనియర్ కళాశాలలో 254మంది విద్యార్థులకు గాను 5 మంది గైర్హాజరయ్యారన్నారు. త్రివేణి జూనియర్ కళాశాలలో 117మంది విద్యార్థులకు 9 మంది గైర్హాజర యారని తెలిపారు. చైతన్య జూనియర్ కళాశాలలో 107 మందికి 5 మంది విద్యార్థులు గైర్హాజర యారని తెపారు. 678మందికి గాను 39 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్‌లు గజాల, వెంకటయ్య, సుదర్శన్, రాజేంద్రప్రసాద్, మహేశ్ తెలిపారు.

కార్మికులకు హక్కులపై పోరాటం

చారకొండ, మార్చి 10 : గ్రామ పంచాయతీ కార్మికుల హక్కులపై పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా నేత శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షలకు అంతా సిద్ధం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 10 : మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు డీఈవో రమేశ్‌కుమార్ తెలిపారు. జిల్లాలోని 251 ప్రభుత్వ, 67 ప్రైవేట్ పాఠశాలల నుంచి 10,598 మంది హాజరు కానున్నారన్నారు. అందులో 5,311మంది బాలికలు, 5,242 బాలురు, 45మంది ఇతరులు సబ్జెక్టుల్లో వెనకబడిన పరీక్షలు రాయనున్నారు.

మరమ్మతులకు నిధుల విడుదల

తిమ్మాజిపేట, మార్చి 10 : గత సంవత్సరం ఆగస్టు- సెప్టెంబర్ నెలల మధ్యలో కురిసిన భారీవర్షాలకు దెబ్బతిన్న పాఠశాలలో తాత్కాలికంగా మరమ్మతులకు నిధులు విడుదలయ్యాయి. జిల్లాలో మొత్తం 32 పాఠశాలలో రూ.64లక్షలు విడుదల కాగా, తిమ్మాజిపేట మండలంలో జెడ్పీహెచ్ఎస్, సీపీఎస్ పాఠశాలలకు, కోడుపర్తి, బుద్ధస ముద్రం, ఇప్పలపల్లి యూపీఎస్, పీఎస్ చేగుంట పాఠశాలలకు నిధులు రూ.2లక్షల చొప్పున విడుదలైనట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలకు పాల్పడితే చర్యలు

కొల్లాపూర్ రూరల్, మార్చి 10: కొల్లాపూర్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని నల్లమల అడవులలో గతనెల 24న నల్లమల అడవులలో అగ్ని ప్రమాదాలు సంభవించింది. నల్లమలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు పారెస్ట్ రేంజ్ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న ప్రజలు అడవులల్లోకి వెళ్లొద్దని, ముఖ్యంగా గొర్రెల కాపరులు, అగ్నికి సంబంధించిన వస్తువులు తీసుకెళ్లొద్దన్నారు. ఎవరైనా అగ్ని ప్రమాదాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అటవీ ప్రాంతాల ప్రజలు అడవులను కాపాడానికి సహకరించాలని ఆయన కోరారు .

అనాథ పిల్లలకు బియ్యం పంపిణీ

పెద్దకొత్తపల్లి, మార్చి 10: మండలంలోని కల్వకోలులో చందు కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు తల పిడికెడు బియ్యాన్ని ఇంటి వద్ద నుంచి తెచ్చి సోమవారం అనాథ ఆశ్రమాలకు బియ్యం పంపిణీ చేశారు. విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు బియ్యం తెచ్చి విద్యార్థులకు స్ఫూర్తిని నింపారు. విద్యార్థులకు చ